# అభివృద్ధికి చిరునామా ధర్మపురి

- ప్రగతిని పరుగులు పెట్టిస్తున్న సర్కారు
- మంత్రి కొప్పుల కృషితో మారిన నియోజకవర్గ రూపురేఖలు
- రూ.1650 కోట్లతో అనేక పనులు
- రూ.247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాలు



ధర్మపురిలో రూ.4 కోట్లతో నిర్మించిన సమీకృత మార్కెట్

**సమైక్య పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ధర్మపురి నియోజకవర్గం బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ప్రగతికి చిరునామాగా మారింది. స్వరాష్ట్రంలో నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక కృషితో నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. దాదాపు రూ.1650 కోట్లతో అనేక పనులు చేపట్టడంతో అభివృద్ధిలో ధర్మపురి ఆదర్శంగా నిలుస్తున్నది.**

జగిత్యాల, అక్టోబర్ 2(నమస్తే తెలంగాణ)/ధర్మపురి : సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి, మంత్రి ఈశ్వర్ చొరవతో ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది. 2009 నుంచి ధర్మపురి శాసనసభ్యులుగా, చీఫ్‌విప్‌గా, మంత్రిగా ఉన్న ఉద్యమ నాయకుడు కొప్పుల ఈశ్వర్ పెద్ద ఎత్తున నిధులు తీసుకవచ్చి నియోజకవర్గంలోని ప్రతీ పల్లెలో సమస్యలు లేకుండా చూస్తున్నారు. లిఫ్టులు, చెక్‌డ్యాములు నిర్మాణంతో పాటు మిషన్ కాకతీయ ప్రాజెక్టు కింద చెరువుల పునరుద్ధరించారు. రోడ్లు, నీటి వనరుల నిర్మాణాలు, విద్యాసంస్థలు, రహదారుల విస్తరణ, దేవాలయాలు, మజీదులు, చర్చిల అభివృద్ధి, కొత్తరోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి చిరునామాగా నిలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో చెరువుల మరమ్మతులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు, ఎత్తిపోతల పథకాల నిర్మాణాలతో నీటిలభ్యత పెరగడంతో చివరి ఆయకట్టుకు సైతం నీరందింది, పంటలు పుష్కలంగా పండుతున్నాయి. గతంలో కాలువ చివరి భూములకు సాగునీరందక బీళ్లుగా ఉండేవి. నేడు ఎక్కడ చూసినా పచ్చని పొలాలతో కళకళలాడుతున్నాయి. నియోజకవర్గంలో 100 మంది దళితులకు దళిత బంధు పథకం ద్వారా రూ.10కోట్లు మంజూరయ్యాయి. మరో 1500 మందికి ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.



రూ.1.70 కోట్లతో నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎస్టీ హాస్టల్ భవనం

### రూ.141 కోట్లతో ధర్మపురి అభివృద్ధి

ధర్మపురి టెంపుల్ సిటీ అభివృద్ధికి రూ.141 కోట్ల నిధులు మంజూరు చేయగా.. కొన్ని పనులు పూర్తయ్యాయి. మరిన్ని పురోగతిలో ఉన్నాయి. మేజర్ పంచాయతీగా ఉన్న ధర్మపురిని 2018లో మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయింది. తర్వాత రూ.25 కోట్లు మంజూరయ్యాయి. దేవస్థానం అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరయ్యాయి. 2019లో సీఎం కేసీఆర్ ధర్మపురిని సందర్శించిన సందర్భంలో రూ.10 కోట్లు ప్రకటించి మంజూరు చేశారు. అలాగే, డీఎంఎఫ్టీ నిధులు రూ.6 కోట్లు కేటాయించగా.. మొత్తం రూ.141 కోట్లతో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల అభివృద్ధి, పట్టణాన్ని సుందరీకరించి, పర్యాటక ప్రాంతంగా రూపొందించేందుకు సమగ్ర ప్రణాళికతో వ్యూహం రూపొందించారు.

### రూ.247.86 కోట్లతో 11 ఎత్తిపోతల పథకాలు

ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్ మండలాల రైతులకు చెందిన దాదాపు 14 వేల ఎకరాలకు సాగునీరందించడం కోసం గోదావరినది ఆధారంగా 11 ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. వీటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.247.86 కోట్లు కేటాయించింది. ధర్మపురి మండలంలో తొమ్మిది, వెల్గటూర్ మండలంలో రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరందుతున్నది. ఇందులో ధర్మపురి మండలం దొంతాపూర్‌లో రూ.18.24 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకంతో 1824 ఎకరాలు, ఎడపల్లిలో రూ.9.27కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకంతో 1200 ఎకరాలు, రూ.10.89 కోట్లతో నిర్మించిన జైన ఎత్తిపోతల పథకంతో వెయ్యి ఎకరాలు, రూ.10 కోట్లతో నిర్మించిన రాజారం ఎత్తిపోతల పథకంతో వెయ్యి ఎకరాలు, రూ.18.91 కోట్లతో నిర్మించిన దమ్మన్నపేట ఎత్తిపోతల పథకంతో 1550 ఎకరాలకు సాగునీరందుతున్నది. అక్కెపెల్లి చెరువు నింపేందుకు రూ.60.80 కోట్లు మంజూరు కాగా.. పనులు టెండర్ దశలో ఉన్నాయి. ఇవి పూర్తయితే 4377 ఎకరాలకు సాగునీరందనున్నది. రూ.19.20 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం ద్వారా 2200 ఎకరాలు, రూ.10 కోట్లతో నిర్మించిన రాయపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 1200 ఎకరాలకు సాగునీరందనున్నది. రూ.37.63 కోట్లతో వెల్గటూర్ మండలం స్తంభంపల్లిలో నిర్మించిన ఎత్తిపోతల పథకం ద్వారా 3585 ఎకరాలు, రూ.29.64కోట్లతో వెల్గటూర్‌లో నిర్మించిన ఎత్తిపోతల పథకంతో 1757 ఎకరాలు, రూ.14.35కోట్లతో నిర్మించిన మత్తునూర్ ఎత్తిపోతల పథకంతో 2300 ఎకరాలకు సాగునీరందుతున్నది. వీటితోపాటు నియోజవర్గంలోని చెరువులన్నీ మిషన్ కాకతీయ ప్రాజెక్టు కింద పునరుద్ధరించారు. దీంతో నియోజవర్గంలోని ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగునీరందుతున్నది.

### రూ.5.28 కోట్లతో 24 రైతు వేదికలు

రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వారు సమావేశమయ్యేందుకు క్లస్టర్‌కో రైతువేదికను నిర్మించింది. ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గం మొత్తం 24 రైతువేదికలు నిర్మించారు. ఒక్కో వేదికకు రూ.22 లక్షల చొప్పున 5.28 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. క్లస్టర్ల వారీగా ధర్మపురి మండలంలో 4, పెగడపల్లిలో 4, గొల్లపెల్లిలో 5, వెల్గటూర్‌లో 5, బుగ్గారంలో 1, ధర్మారంలో 5 నిర్మించారు.



గొల్లపల్లి మండలంలోని చందోళి రైతు వేదిక

### ఖబ్రస్థాన్, మజీదులు, చర్చిలకు రూ.14.39 కోట్లు

అన్ని మతాలను గౌరవిస్తూ నియోజకవర్గంలోని చర్చిలు, ఖబ్రస్థాన్‌లు, మజీదుల నిర్మాణాలు, మరమ్మతులకు ప్రభుత్వం రూ14.39 కోట్లు వెచ్చించింది. ఇందులో ఖబ్రస్థాన్, మసీదులకు రూ.4.74 కోట్లు, చర్చిల మరమ్మతులకు రూ.9.65 కోట్లు కేటాయించింది.

### అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం



అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నా. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఆయన సహకారంతో దినదినాభివృద్ధి జరుగుతున్నది. 2014కు ముందు 2014 తర్వాత ధర్మపురికి చాలా తేడా తీసుకువచ్చాం. ప్రతి పల్లె మురిసిపోతుంది. నియోజకవర్గ అభివృద్ధిని ఓ యజ్ఞంలా భావించి వేలాది కోట్ల రూపాయలు తీసుకువచ్చాం. ధర్మపురి నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు జరిగిన అభివృద్ధిని చూస్తే ఎంతో గర్వంగా ఉంటుంది. 2009లో పరిస్థితి దయనీయంగా ఉండేది. రూ.141 కోట్లతో ధర్మపురి పట్టణంలో అభివృద్ధి పనులు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. గోదావరిలో మురుగునీరు కలువకుండా రూ.6.7 కోట్లు వెచ్చించి 2 కిలోమీటర్ల దూరానికి అండర్‌గ్రౌడ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేశాం. ధర్మపురిలో 30 పడకల దవాఖానను 50 పడకలుగా అప్‌గ్రేడ్ చేయించాం. ఆక్సీజన్ ప్లాంట్, డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించాం. నా హయాంలో ఇంతటి అభివృద్ధి సాధించినందుకు ఎంతగానో గర్వపడుతున్న.

**- రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్**

### ఎస్‌డీఎఫ్, డీఎమ్ఎఫ్టీ, ఆర్అండ్‌బీ, పీఆర్ నిధులతో చేపడుతున్న, చేపట్టిన రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు

- వెల్గటూర్ మండలంలో రూ.12 కోట్లతో అంబారిపేట–చెగ్యాం డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయింది.
- చిల్వకోడూర్– స్తంభంపల్లి మధ్య రూ.13 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం.
- రూ.3 కోట్లతో వెల్గటూర్ మండలం పెద్దవాగుపై మూడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణం.
- రూ.1.50 కోట్లతో కేజీబీవీ హాస్టల్ నిర్మాణం.
- రూ.1.50 కోట్లతో స్తంభంపల్లి నుంచి కోటిలింగాల దేవస్థానం వరకు రోడ్డు.
- రూ.11.50 కోట్లతో వెల్గటూర్ మండలంలో 5 హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తి.
- గొల్లపెల్లి మండలంలో రూ.15 కోట్లతో చిల్వకోడూర్–పెగడపల్లి డబుల్‌రోడ్డు పూర్తి.
- రూ.14 కోట్లతో గొల్లపెల్లి– ఆరవెల్లి వరకు రాఘవపట్నం, లింగాపూర్, అగ్గిమల్ల, గుంజపడుగు గ్రామాలను కలుపుతూ మళ్లీ గొల్లపల్లి వరకు రింగ్‌రోడ్డు పనులు ప్రగతిలో ఉన్నాయి.
- రూ.16 కోట్లతో స్తంభంపల్లి– చిల్వకోడూర్ మధ్యలో డబుల్‌రోడ్డు నిర్మాణం పురోగతిలో ఉంది.
- రూ.15 కోట్లతో వెల్గటూర్ నుంచి కల్లెడ డబుల్ రోడ్డు నిర్మాణం పురోగతిలో ఉంది.
- రూ.4 కోట్లతో దట్నూర్ వంతెన నిర్మాణం పూర్తి.
- రూ.4 కోట్లతో చిల్వకోడూర్, లొత్తునూర్‌లో రెండు చెక్ డ్యామ్‌ల నిర్మాణం.
- రూ.10 కోట్లతో తిర్మలాపూర్ –చిల్వకోడూర్ మధ్య డబుల్ రోడ్డు పూర్తి.
- రూ.4 కోట్లతో గొల్లపెల్లి మండల కేంద్రంలో డబుల్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి.
- రూ.2 కోట్లతో ఇబ్రహీంనగర్–శంకర్‌రావ్‌పేట బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి.
- రూ.4 కోట్లతో ఇస్రాజ్‌పల్లి నుంచి గుంజపడుగు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి.
- రూ.14 కోట్లతో వెంగళాపూర్ టూ అనంతారం రోడ్డు నిర్మాణం పూర్తి.
- రూ.8 కోట్లతో శెకల్ల వంతెన, గుంజపడుగు హైలెవల్ వంతెనల నిర్మాణం పూర్తి.
- రూ.6.7 కోట్లతో ధర్మపురి వద్ద గోదావరిలో మురుగ నీరు కలువకుండా మహాడ్రైనేజీ నిర్మాణం పూర్తి.
- రూ.1.30 కోట్లతో ధర్మపురి పట్టణ నడిబొడ్డున మురికి కూపంలా ఉన్న చింతామణి చెరువు సుందరీకరణ పనులు పూర్తి.
- రూ.16 కోట్లతో ధర్మపురి పట్టణ పరిధిలోని జాతీయరహదారి 6 లైన్ల రహదారిగా విస్తరణ.
- రూ.2 కోట్లతో ధర్మపురికి తాగునీరందించేందుకు కమలాపూర్ బోలీ చెరువు ఆధారంగా ఫిల్టర్ బెడ్ నిర్మాణం పూర్తి.
- రూ.11.10 కోట్లతో ధర్మపురి పట్టణంలోని అంతర్గత సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి.



ధర్మపురిలోని ముదిరాజ్ కాలనీలో సుందరీకరించిన చౌరస్తా





కావలెను

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

CHANGE OF NAME

★ I, DESHDENI SHANKAR, S/o. Deshdeni Bheemaiah, R/o. H.No. 7-4-260, Vidya Nagar, Jagityal, TS. Changed My Name as DESHAVENI SHANKAR, S/o. Deshaveni Rajanna.
NT-318142

NAME CHANGED

★ Kummari Babayi D/o. Yellaiah (Before Marriage) and Adelli Babai W/o Parsharam (after marriage) H.No. 2-4-161, Ambedkarnagar, Vemulawada, Rajanna Sircilla Dist. T.S. Both Names are me.
NTK-316573

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

